RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 57 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం 3 డిసెంబర్ 2024

# ప్రజలు చెప్పిందే ఫైనల్..!



- ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి
- ఫీడ్ బ్యాక్ ఆధారంగానే సేవలలో మార్పులు
- మెరుగైన సేవల కోసం నేరుగా అభిప్రాయ సేకరణ
- ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలి
- నాణ్యమైన సేవలకై ప్రజలు ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలి
- ప్రజలను కోరిన ఏపీ సీఎం చంద్రబాబు
- ప్రజాభిప్రాయ సేకరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయం



అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2: చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త నిర్ణయాన్ని తీసుకుంది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌర సేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నది ఆ నిర్ణయం. ఆ ఫీడ్ బ్యాక్ ఆధారంగానే సేవలలో మార్పులు, కొనసాగించాలని ముఖ్యమంత్రి తాజా ఆదేశాలిచ్చారు.. మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు. అందుకు ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని సూచించారట. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ కావాలని, నాణ్యమైన సేవల కోసం ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని కూడా ప్రజలను కోరుతున్నారు ఏపీ సీఎం చంద్రబాబు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది.

మిగతా 4లో

# విభజన అంశాలపై ఏపీ, తెలంగాణ సీఎస్‌ల భేటీ...

## తేలని విద్యుత్ బకాయిల అంశం

- దాదాపు రెండు గంటల పాటు సాగిన అధికారుల సమావేశం
- లేబర్ సెస్ పంపకానికి కుదిరిన అంగీకారం
- డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయం



అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2: ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశాలపై జరిగిన రెండు రాష్ట్రాల సీఎస్‌ల సమావేశంలో మూడు అంశాలు కొలిక్కి రాగా, విద్యుత్ బకాయిల అంశం మాత్రం తేలలేదు. విభజన అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారుల కమిటీ ఈరోజు ఏపీలో భేటీ అయింది. ఇరురాష్ట్రాల సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ దాదాపు రెండు గంటల పాటు సమావేశమైంది. రూ. 861 కోట్ల మేర లేబర్ సెస్‌ను ఏపీ-తెలంగాణ మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది. ఈ పన్నుల పంపకాలపై ఇరు రాష్ట్రాల శాఖల అధికారులు సమావేశమై ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడినట్లుగా తెలుస్తోంది. 9, 10వ షెడ్యూల్ సంస్థల ఆస్తులు, అప్పులు పంపకాల అంశం కూడా తేలలేదు. ఉద్యోగుల మార్పిడిపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలతో సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయించారు. విభజన అంశాలపై చర్చించేందుకు మరోసారి భేటీ కావాలని సీఎస్‌లు నిర్ణయించారు.

# ప్రభుత్వ బడుల్లో ప్రోగ్రెస్ కార్డులు ఉండవ్..

కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం..!



2లో

# చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ

## రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై చర్చ

- ఢిల్లీ టూర్ విశేషాలు వివరించిన ఉప ముఖ్యమంత్రి
- రాజ్యసభ సభ్యుల ఎన్నికపై సుదీర్ఘ చర్చ
- కాకినాడ పోర్ట్ సందర్శనను వివరించిన పవన్
- అక్రమాలకు అడ్డా పోర్ట్ మారిందంటూ వివరణ
- సోషల్ మీడియా అరెస్ట్ లపై ప్రస్తావన



అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో వీరిద్దరి మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్యసభ సభ్యుల ఎంపిక, బీజేపీ ప్రతిపాదనపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీ పర్యటన వివరాలను చంద్రబాబు దృష్టికి పవన్ తీసుకొచ్చినట్లు సమాచారం.. అంతే కాకుండా తాజా రాజకీయ పరిణామాలు సైతం ప్రస్తావనకు వచ్చాయి. కాకినాడలో రేషన్ బియ్యం మాఫియా పైనా సీఎం, డిప్యూటీ సీఎం చర్చించారు. ఇక సోషల్ మీడియాలో పోస్టులపై తీసుకుంటున్న చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో



# సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంలో స్వల్ప ఊరట

- తనపై నమోదైన ఎఫ్ఐఆర్ లను కొట్టివేయాలని భార్గవరెడ్డి పిటిషన్
- హైకోర్టులో పిటిషన్ వేసుకోవాలన్న సుప్రీం
- రెండు వారాల వరకు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దని పోలీసులకు ఆదేశం

2లో

# రేషన్ బియ్యం అక్రమ రవాణా ఇకపై వ్యవస్థీకృత నేరం



: ఏపీ ప్రభుత్వ నిర్ణయం

2లో

- రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం
- పోలీస్, రవాణా, సివిల్ సప్లైస్, మారిటైమ్ బోర్డు అధికారులతో సమీక్ష
- రాష్ట్రంలోని పోర్టుల నుంచి బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయం

# హడావిడి చేయడం కాదు... నిజాలు వెలికితీయాలి: షర్మిల

- ఇటీవల కాకినాడ పోర్టులో పవన్ కల్యాణ్ తనిఖీలు
- పీడీఎస్ బియ్యం తరలింపు వెనుక పెద్ద మాఫియా ఉందన్న షర్మిల
- ఇదో జాతీయస్థాయి కుంభకోణం అని వ్యాఖ్యలు
- నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్
- ప్రత్యేక దర్యాప్తు కమిటీ, లేక, సీబీఐతో విచారణ జరిపించాలంటూ ట్వీట్



అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొన్నిరోజుల కింద కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టిన నేపథ్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో పీడీఎస్ బియ్యం విదేశాలకు తరలించడం వెనుక పెద్ద మాఫియా ఉందని, ఇదో జాతీయస్థాయి కుంభకోణం అని పేర్కొన్నారు. అక్రమ బియ్యాన్ని పట్టుకునేందుకు బోట్లు వేసుకుని సముద్రంలో హడావిడి చేయడం కాదు... నిజాలు వెలికి తీయాలి... మిగతాది 2లో...

# కింది కోర్టుల్లో పిటిషన్లపై వివరాలు ఇవ్వండి

- జగన్ అక్రమాస్తుల కేసు... ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు
- కేసుల విచారణ ఆలస్యమవుతోందని రఘురామకృష్ణరాజు పిటిషన్
- తదుపరి విచారణ ఈనెల 13కు వాయిదా



అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2: వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తుల కేసులో పూర్తి వివరాలను అందించాలని ఈడీ, సీబీఐలను సుప్రీంకోర్టు ఆదేశించింది. 2 వారాల్లోగా వివరాలను అందించాలని ఆదేశాలు జారీ చేసింది. కింది కోర్టుల్లో ఉన్న డిశ్చార్జి పిటిషన్లు, తెలంగాణ హైకోర్టులో ఉన్న పెండింగ్ అప్లికేషన్ల వివరాలను అందించాలని ఆదేశించింది. ఈడీ, సీబీఐ రెండూ విడివిడిగా చార్ట్ రూపంలో వివరాలను అందించాలని చెప్పింది. జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ఆలస్యమవుతోందని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మిగతాది 2లో...

# కింది కోర్టుల్లో పిటిషన్లపై వివరాలు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. కేసు విచారణను మరో రాష్ట్రానికి వాయిదా వేయాలని పిటిషన్ లో ఆయన కోరారు. ఈ పిటిషన్ ను ఈరోజు జస్టిస్ ఓకా ధర్మాసనం విచారించింది. రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఆదేశించిందని సుప్రీంకోర్టు దృష్టికి న్యాయవాదులు తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ... ఇన్నేళ్లపాటు విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా... డిశ్చార్జి పిటిషన్లు, వాయిదా పిటిషన్లు, ఉన్నత కోర్టులో విచారణ పెండింగే ఆలస్యానికి కారణమని న్యాయవాదులు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు ఇస్తే... తగిన ఆదేశాలను జారీ చేస్తామని చెప్పిన సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది.

# సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంలో స్వల్ప ఊరట

అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2:
వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు, వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. టీడీపీ, వైసీపీ నేతలపై అసభ్యకర పోస్టులను పెట్టిన కేసుల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ లను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆయన ఆశ్రయించారు. అయితే ఈ పిటిషన్ ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టులో పిటిషన్లు వేసుకోవాలని సూచించింది. ఏపీ హైకోర్టును ఆశ్రయించేందుకు ఆయనకు రెండు వారాల సమయం ఇచ్చింది. అప్పటి వరకు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించింది. భార్గవరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్, ఏపీ ప్రభుత్వం తరపున మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. పాత విషయాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారని సిబాల్ అన్నారు. చట్టాలు ఎప్పటివనేది ముఖ్యం కాదని... మహిళలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను చూడాలని లూథ్రా చెప్పారు. దర్యాప్తుకు కూడా భార్గవరెడ్డి సహకరించడం లేదని... సుప్రీంకోర్టు ముందు కూడా అనేక విషయాలను గోప్యంగా ఉంచారని తెలిపారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పందిస్తూ... అసభ్య వ్యాఖ్యలు చేసే ఎవరైనా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సిందేనని వ్యాఖ్యానించింది.

# ప్రభుత్వ బడుల్లో ప్రోగ్రెస్ కార్డులు ఉండవ్.. కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం..!



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ డిసెంబర్ 02: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కూళ్లలో కూటమి సర్కార్ సరికొత్త సంస్కరణలకు నడుం బిగిస్తుంది. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులకు బదులు హోలిస్టిక్ కార్డులు (సమగ్ర ప్రగతి పత్రాలు) ఇవ్వాలని తాజాగా పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. గతంలో ప్రతి తరగతికి ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చేవారు. వీటిల్లో విద్యార్థుల హాజరు, పరీక్షల్లో వారు సాధించిన మార్కులను పొందుపరిచే వారు. కానీ వీటి స్థానంలో కొన్ని మార్పులు చేసి హోలిస్టిక్ కార్డులను రూపొందించారు. వీటిని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇవ్వనున్నారు. హోలిస్టిక్ కార్డులు లోపల పేజీలో క్యూఆర్ కోడ్‌ను పొందుపరిచారు. ఫోన్ ద్వారా దీన్ని స్కాన్ చేసి.. విద్యార్థి అభ్యసన సవాళ్లను గుర్తించడానికి వీలుగా ఇది ఉపయోగపడుతుంది. అలాగే విద్యార్థి అభ విద్యార్థి బ్లడ్ గ్రూప్, ఎత్తు, బరువు, బీఎంఐ వంటి తదితర అంశాలు కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. హోలిస్టిక్ కార్డుల ద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని ఎప్పటికప్పుడు అంచనా వేయవచ్చని విద్యాధికారులు చెబుతున్నారు.

# హడావిడి చేయడం కాదు... నిజాలు వెలికితీయాలి: షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

అక్రమ బియ్యాన్ని పట్టుకునేందుకు బోట్లు వేసుకుని సముద్రంలో హడావిడి చేయడం కాదు... నిజాలు వెలికి తీయాలి... ఈ మేరకు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల స్పష్టం చేశారు. "పేదల పొట్టకొట్టి రూ.48 వేల కోట్ల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక ప్రజా ప్రతినిధుల హస్తం ఉంది. క్షేత్రస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉంది. ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండడంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్లు మూసుకుంది! గత మూడేళ్లలో ఏపీలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయింది. దీన్ని బట్టే మన చెక్ పోస్టుల పనితీరు ఎలా ఉందో అంచనా వేయొచ్చు. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం పోర్టుల వరకు ఎలా వెళుతోంది? గత ప్రభుత్వ పెద్దలకు రైస్ మాఫియాతో లింకులు ఉన్నాయా? ఇందులో మిల్లర్ల చేతివాటం ఉందా? రేషన్ డీలర్ల మాయాజాలమా? ప్రతి రోజు తనిఖీల సంగతేంటి? ఈ నిజాలు వెలికితీయాల్సిన అవసరం ఉంది. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలి. లేకపోతే విచారణ బాధ్యతలు సీబీఐకి అప్పగించండి. ఏపీ అంటే అన్నపూర్ణమ్మ... మనది ప్రపంచానికి అన్నం పెట్టే రాష్ట్రం. అలాంటి రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారు. కష్టపడి పంట పండించే రైతుకు కన్నీళ్లు దక్కుతుంటే... బియ్యం అక్రమార్కులకు కాసులు దక్కుతున్నాయి... ఇదీ మన రాష్ట్ర దుస్థితి" అంటూ షర్మిల సోషల్ మీడియాలో ధ్వజమెత్తారు. తన పోస్టుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లను ట్యాగ్ చేశారు.

# రాయలసీమలో రెండో రాజధాని పెట్టాలి

**ఏకపక్ష నిర్ణయాలతో ప్రాంతీయ విభేదాలకు అవకాశం**

**హైకోర్టు బెంచ్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తామనడం సరికాదు**

**మాజీ మంత్రి సాకే శైలజానాథ్ కీలక వ్యాఖ్యలు**




అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2:
కర్నూలులో ఏర్పాటు కావాల్సిన హైకోర్టును అమరావతికి తీసుకెళ్లి, హైకోర్టు బెంచ్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తామని చెప్పడం సరికాదని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేస్తామని గత వైసీపీ ప్రభుత్వం ప్రతిపాదించిందని గుర్తు చేశారు. అమరావతికి హైకోర్టును తరలించడం సరికాదని అన్నారు. కర్నూలులో బెంచ్ ను ఏర్పాటు చేయడం రాయలసీమకు అన్యాయం చేయడమేనని చెప్పారు. కడప కేంద్రంగా ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించారని... కడపలో ఉంటే ఇబ్బంది ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాజధానిని, హైకోర్టును అమరావతిలో ఏర్పాటు చేస్తున్నందువల్ల... రాయలసీమ ప్రాంతంలో రెండో రాజధానిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏకపక్ష నిర్ణయాలతో ప్రాంతీయ విభేదాలు తలెత్తి... మళ్లీ వేర్పాటువాదం బలపడే ప్రమాదం ఉందని అన్నారు.

# డీ. ఎస్. సి. ఉర్దూ విద్యార్థుల కొరకు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి ఫారూఖ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 02:
డి. ఎస్. సి ఉర్దూ విద్యార్థుల కొరకు ప్రముఖ ఉర్దూ రచయిత సి. అబ్దుల్ అజీజ్ తయారు చేసిన జనరల్ నాలెడ్జ, కరెంట్ అఫెర్స్ మెటీరియల్ ను పుస్తక రూపంలో డి. టి. పి చేయించారు. ఇ పుస్తకాన్ని ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు హాఫీజ్ అంజద్ భాష సిద్దిఖి మరియు 19 వ వార్డు టి. డీ. పి. ఇన్చార్జి మహమ్మద్ రఫీ(మున్న) స్వంత నిధుల తొ ప్రచురించారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ ఫారుఖ్ చేతుల మీదుగా అబ్దుల్ అజీజ్ వ్రాసిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు టి. డీ. పి. రాష్ట్ర యువ నాయకుడు ఎన్. ఎమ్. డీ ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ రేంజ్ హస్మొద్దీన్, అబ్దుల్ అజీజ్, హాఫీజ్ అంజద్ భాష సిద్దిఖి, మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థుల కొరకు ప్రచురితమైన పుస్తకాన్ని రాష్ట్ర మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ గారి చేతుల మీదుగా ఆవిష్కరిబడం తొ హర్షం వ్యక్తం చేశారు.. డిసెంబర్ 8 వ తేదీ స్థానిక మున్సిపల్ బాలికల ఉన్నత ఉర్దూ పాఠశాల లో టి. డీ. పి. యువ నాయకుడు ఎన్. ఎమ్. డీ. ఫెరొజ్ గారి చేతుల మీదుగా ఉర్దూ విద్యార్థుల కు ఉచిత పంపిన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ మాట్లాడుతూ ఉర్దూ భాష అభివృద్ధికి, ఉర్దూ విద్యార్థుల కు గుణాత్మకం గా విద్య అందించేందుకు కృషి లో భాగం గా డి. ఎస్. సి. వ్రాస్తున్న ఉర్దూ విద్యార్థుల కొరకు జనరల్ నాలెడ్జ,



కరెంట్ అఫెర్స్ మెటీరియల్ తయారు చేసిన అబ్దుల్ అజీజ్, మరియు ఈ మెటీరియల్ ను పుస్తక రూపంలో స్వంత నిధులు తొ ప్రచురించి ఉర్దూ విద్యార్థులకు ఉచిత పంపిణీ చేయుటకు ముందుకు వచ్చిన ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు హాఫీజ్ అంజద్ భాష సిద్దిఖి, 19 వ వార్డు టి. డీ. పి. ఇంచార్జ్ మున్న ను అభినందించారు. ఈ పుస్తకాన్ని ఉచితంగా తీసుకుని శ్రద్ధ తొ చదివి ఉపాధ్యాయ వృత్తి లో స్థిర పడాలని డి. ఎస్. సి. – 2024 కు హాజరవుతూన్న ముస్లిం మైనారిటీ ఉర్దూ విద్యార్థుల ను ఆకాంక్షించారు. త్వరలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్, మైనారిటీ సంక్షేమ శాఖ తరుపున డి. ఎస్. సి. 2024 హాజరవ్వతున్న మైనారిటీ విద్యార్థులకు ఉర్దూ, తెలుగు మాధ్యమం లో జొయ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులకు సిడిఎం వారు నంద్యాలలో ఒక జోయా కోచింగ్ సెంటర్ (ఉర్దూ మీడియం), మరియు శ్రీ రాజేశ్వరి కోచింగ్ సెంటర్ (తెలుగు మీడియం) వారికి మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగింది. కాబట్టి విద్యార్థులందరూ గమనించగలరు. మా ఇన్స్టిట్యూషన్ నందు అప్లికేషన్ ఫామ్ అందుబాటులో కలవు. అప్లికేషన్ సబ్మిషన్ చేయడానికి చివరి తేదీ 15.12.2024. తరగతులు డిసెంబర్ రెండవ వారం నుంచి ప్రారంభమగును, ఈ కార్యక్రమంలో ఇమాముల సంఘం నాయకులు, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటి

(మొదటి పేజీ తరువాయి)

.వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన మూడు స్థానాల్లో.. ఎన్నికలు జరగనున్నాయి.. నేటి నుంచి నామినేషన్లను స్వీకరించనున్న తరుణంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ కావడం ఆసక్తి రేపింది.. ఈ భేటీలో రాజ్యసభకు వెళ్లే వారి పేర్లు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది.. టీడీపీకి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. దీంతో ఈ ఉప ఎన్నిక ద్వారా పెద్దల సభలోకి మళ్లీ ఎంట్రీ అవ్వాలని భావిస్తోంది. అయితే.. రాజ్యసభ రేసులో టీడీపీ నుంచి మాజీ రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, ఇక గుంటూరు ఎంపీ సీటును త్యాగం చేసిన మాజీ ఎంపీ గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహన్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.. జనసేన కూడా ఓ స్థానాన్ని అడుగుతున్నట్లు సమాచారం.. పొత్తు ధర్మంలో భాగంగా.. అనకాపల్లి లోక్ సభ సీటుని త్యాగం చేసిన మెగాబ్రదర్ నాగబాబు కూడా రేసులో ఉన్నారని సమాచారం.. దీంతో ఆయనకు రాజ్యసభ అవకాశం ఇవ్వాలన్న వాదన వినిపిస్తోంది. ఇక బీజేపీ కూడా మిత్రధర్మంగా తమకు ఒక సీటును ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఆపార్టీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి రేసులో ఉన్నట్లు సమాచారం.. ముఖ్యంగా రాజ్యసభ ఎన్నికలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు టాక్ వినిపిస్తోంది. రాజ్యసభకు డిసెంబర్ 3 నుంచి 10 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు డిసెంబర్ 13. డిసెంబర్ 20న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటించనుంది ఎన్నికల సంఘం.. కాగా.. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం.. ప్రస్తుతం వైసీపీ బలం 11 మాత్రమే. అందువల్ల ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచే అవకాశం లేదు. దీంతో మొత్తం రాజ్యసభ స్థానాలు కూటమి పార్టీలకే దక్కనున్నాయి. అలాగే రాజధాని అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చర్చించారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి అమరావతి పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలతోపాటు ఇటీవల ఢిల్లీ వేదికగా చోటు చేసుకున్న కీలక పరిణామాలపై వీరు చర్చించారు. అయితే సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన మృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఇక నామినేటెడ్ పోస్టుల విషయంలో త్వరలో నాలుగో జాబితా విడుదలపై కసరత్తు చేస్తున్నారు. అందులోభాగంగా పలువురి పేర్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. మూడు జాబితాల విషయంలో ఎటువంటి వివాదాలకు తావు లేకపోవడంతో నాలుగు జాబితా సైతం కష్టపడి పని చేసిన వారికి పదవులు కేటాయించాలని వీరిద్దరు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. మరో 15 రోజుల్లో నాలుగో జాబితా విడుదల చేసే అవకాశముంది. కాకినాడ పోర్ట్ నుంచి ప్రజా పంపిణి బియ్యం స్మగ్లింగ్ అవుతున్న నౌకను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వయంగా సీజ్ చేయించారు. ఈ నేపథ్యంలో ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఈ అంశంపై వైసీపీ నేతలు పేర్ని నాని, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బియ్యం అక్రమ రవాణా విషయంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయిన విషయం విధితమే. తాజాగా వీరి భేటీలో ఈ అంశాన్ని ప్రధానంగా చర్చించినట్లు సమాచారం

ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో ఏపీ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాయి. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటులో భాగంగా ఈ మూడు పార్టీలకు చెందిన ఆశావహులు.. ఎన్నికల బరిలోకి దిగలేదు. ఈ నేపథ్యంలో వారికి నామినేటేడ్ పదవులు కేటాయిస్తామని.. ముందే పార్టీల అధినేతలు హామీ ఇచ్చారు. దీంతో ఈ ఎన్నికల్లో కూటిమ ఘన విజయం సాధించింది. దీంతో నామినేటేడ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా ఇప్పటికే మూడు జాబితాలను విడుదల చేసింది. నాలుగో జాబితా విడుదలకు రంగం సిద్ధం చేస్తుంది.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా ఇకపై వ్యవస్థీకృత నేరం

**: ఏపీ ప్రభుత్వ నిర్ణయం**

**రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం**

**పోలీస్, రవాణా, సివిల్ సప్లైస్, మారిటైమ్ బోర్డు అధికారులతో సమీక్ష**

**రాష్ట్రంలోని పోర్టుల నుంచి బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయం**



అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2:
పేదల కోసం ఉద్దేశించిన బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడాన్ని ఇకపై వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కూడిన మంత్రివర్గ ఉప సంఘం నేడు సమావేశమైంది. ఈ సమావేశంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై చర్చించారు. కాకినాడ పోర్టులో భద్రత వ్యవస్థను బలోపేతం చేయాలని, ఇందులో భాగంగా కాకినాడ పోర్టు భద్రత కోసం ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను నియమించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తున్నందున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై నిఘాను కట్టుదిట్టం చేయనున్నారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌకపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కాకినాడ పోర్టులోని 5 వేర్ హౌసుల్లో సార్టెక్స్ మిషన్లు ఉన్న అంశంపై చర్చించారు. వేర్ హౌసుల్లో యంత్రాలు ఏ విధంగా ఏర్పాటు చేశారని మారిటైమ్ బోర్డు, కాకినాడ పోర్టు అధికారులను మంత్రులు ప్రశ్నించారు. సార్టెక్స్ యంత్రాల ఏర్పాటుపై విచారణ చేపట్టాలని, అందుకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీ, లా అండ్ ఆర్డర్ ఐజీ., సివిల్ సప్లైస్ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ., మారిటైమ్ బోర్డు సీఈవో., కస్టమ్స్ అధికారి, కాకినాడ పోర్టు అధికారులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సానుభూతితో వేగంగా పరిష్కరించండి

**-విఆర్ఓ వ్యవస్థ ప్రక్షాళన జరగాలి. -పిజిఆర్ఎస్ కు 101 సమస్యలు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 02:
ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారని ఇష్టానుసారంగా రెడ్రెస్ చేయకుండా సానుభూతితో పరిష్కరించాలని జిల్లాల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వినుతులను స్వీకరించారు. డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కొంతమంది జిల్లా, మండల స్థాయి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి స్వయంగా సమీక్షిస్తున్నప్పటికి సీరియస్ గా తీసుకోకుండా ఎండార్స్మెంట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యలను సానుభూతితో పరిష్కరించాలని ఆదేశించారు. సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వకపోతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సీఎంఓ కార్యాలయం నుండి వచ్చిన గ్రీవెన్స్ కూడ పెండింగ్లో ఉన్నాయని పరిష్కరించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలను తమవిగా భావించి జవాబుదారితనంతో పరిష్కరించాలన్నారు. జిల్లాలో భూ సమస్యల అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారంలో ప్రజలకు రెవెన్యూ వ్యవస్థపై నమ్మకం కలిగేలా పనులు చేయాలన్నారు.

రెవెన్యూలో కీలక పాత్ర పోషించే విఆర్ఓలు అవినీతికి పాల్పడుతున్నట్లు పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పనితీరు మెరుగుపరచుకొని అవినీతికి ఆస్కారం లేకుండా పనులు చేయాలని కలెక్టర్ మండల స్థాయి విఆర్ఓ లను ఆదేశించారు. ఏవైనా ఫిర్యాదులు వస్తే తీవ్ర కఠిన చర్యలు



తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజా సర్వీసులు అందించడంలో సంబంధిత వ్యక్తులను కార్యాలయాల చుట్టూ పదేపదే తిప్పుకోకుండా నిర్ణీత కాల వ్యవధిలో మెరుగైన సేవలు అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో విఆర్ఓ వ్యవస్థ ప్రక్షాళన జరిగి ప్రజలకు మెరుగైన రీతిలో సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామసభల ద్వారా 14 వేల భూ సమస్యలు స్వీకరించారని సంబంధిత ఆర్డీఓలు, తాసిల్దారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఈనెల 6వ తేదీ లోపల అప్లోడ్ చేయాలని



కలెక్టర్ సూచించారు. జిల్లాలో పిజిఆర్ఎస్ కింద 730 సమస్యలు, బియాండ్ ఎస్ఎల్ఎ లో 44, రీఓపెన్ లో 21 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటిని నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు

1)పాణ్యం మండలం పిన్నాపురం గ్రామ కాపురస్తుడు చిన్న నాగన్న తనకు 2 ఎకరాల 14 సెంట్ల భూమి ఉందనీ.. సమీప బందువులు తనకు తెలియకుండా ఆ భూమిని ఆన్లైన్ లో, పట్టాదారు పాసు పుస్తకాలు చేయించుకున్నారని విచారణ జరిపి తన పేరుమీద ఆన్లైన్ లో మరియు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) నందికొట్కూరు మండలం శాతనకోట గ్రామ వాస్తవ్యుడు ఖాజా మొహిద్దిన్ తనకు గ్రామపొలిమేర లో సర్వే నంబర్ 269లో 4.70 ఎకరాల భూమి ఉన్నదనీ, రీ సర్వే చేసినప్పుడు 1.09 ఎకరాల ఆన్లైన్లో చూపించటం లేదని కేవలం 3.61 ఎకరాల భూమి మాత్రమే చూపిస్తుందని... తన సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 101 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్-ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ జేసీ ఆదేశాలు జారీ చేశారు.

# గిరిజన గురుకుల పాఠశాలలో టీచర్లు లేక అవస్థలు

**-ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ డిసెంబర్02:
ఉమ్మడి జిల్లాలో ఉన్న గిరిజన గురుకులం బాల, బాలికల పాఠశాలలో పాఠాలు చెప్పేవారే లేక విద్యార్థినులు అయోమయంలో పడ్డారని ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. ఈ మేరకు సోమారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ..

కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో కర్నూలు, పాణ్యం, మహానంది, నెరవాడ, బైర్లూటి, శ్రీశైలం, ఆళ్లగడ్డ, అలూరు, తుగ్గలి, ఆయా మండలాల్లో గిరిజన గురుకుల బాలుర, బాలికల పాఠశాలలో పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థి,విద్యార్థి నులు అయోమయంలో పడ్డారని. పాఠశాలకు చెందిన పొరుగు సేవల ఉపాధ్యాయులు వారిని ఒప్పంద ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని కోరుతూ గత 15 రోజులు నుంచి విధులు బహిష్కరించారని అన్నారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థినులే గురువులుగా మారాల్సిన



పరిస్థితి నెలకొంది.

గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులు పరిస్థితి అయోమయంగా ఉందన్నారు. వారికి ప్రారంభంలో రూ.7,500 వేతనం ఇచ్చే వారు. అనంతరం 2017లో తెదేపా ప్రభుత్వంలో వేతనం రూ. 14,800కి పెంచారు. వైకాపా అధికారంలో వచ్చిన తర్వాత ఎలాంటి మార్పు లేదు. అప్పటి నుంచి ఒప్పంద ఉద్యోగులుగా గుర్తించి వేత నాలు పెంచాలని కోరుతూ వస్తున్నారు. వేతనాలు పెంచాలని పాఠశాలలను బహిష్కరిస్తే గిరిజన విద్యార్థులకు బోధించేదేవరని అడిగారు.గిరిజన బాలురు ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యా యులు సమ్మెలోకి వెళ్లడంతో విద్యార్థులే చదువుకోవాలిన పరి స్థితి. పాఠశాలలో మొత్తం వేలమంది విద్యార్థులు ఉన్నారు. వారం రోజులుగా విధులకు హాజరు కావడం లేదు. దీంతో ఆయా గురుకుల ప్రిన్సిపల్ లు విద్యార్థులను ఒక చోట కూర్చోబెట్టి చదివిస్తున్నారు.

ఉపాధ్యాయులు విధులు బహిష్కరించడంతో విద్యార్థులకు పాఠాలు బోధించే వారు లేరు. దాంతో చేసేది లేక విద్యార్థినులు తరగతి గదుల్లో కూర్చుని పుస్తకాలు తిరగేస్తు న్నారు. పదో తరగతి విద్యార్థినులే గురు వులుగా మారి, పాఠాలను చెప్తుంటే.. మిగితా వారు రాత పుస్తకాల్లో రాసుకుం టున్నారు. కొందరు స్కూల్లోకి పోవడమే మానేశారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఉపాధ్యాయులు విధులు బహిష్కరించడంతో విద్యార్థినులు దిక్కు తోచని స్థితిలో ఉండిపోయారు. 10వ తరగతి, ఇంటర్ ఎలా పాస్ అవుతారని కలెక్టర్కు చెప్పారు.

రోజు ఇదే కొనసాగితే బడులు మానేసి పనులకు వెళ్లాల్సి పరిస్థితి వస్తుందన్నారు. ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకొని గిరిజన గురుకులాల విద్యాలయాల్లో బోధించేందుకు టీచర్ల నియామకం చేపట్టాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు.

# ఘనంగా మాజీ కౌన్సిలర్ వాకా శివ శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 02: నంద్యాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ వాకా శివ శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొనడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వాకా శివశంకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ రాష్ట్ర , జిల్లా పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో తన వంతు ప్రాధాన్యత పోషిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ వాకా శివశంకర్ యాదవ్ ని ఎల్లవేళలా గౌరవిస్తుందన్నారు . అలాగే శివ శంకర్ యాదవ్ గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అజ్మీర్, అలీ, గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి, బ్యాంకు తిమ్మయ్య , అడ్వకేట్ మధు , సురేంద్ర గౌడ్ , నాజీర్, సమీ , గుల్లి , కొమ్ము శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక భూ సమస్యలకు పరిష్కారం

**-భాధిత రైతుల భూముల్లో చిరునవ్వులు.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 02:
గత 12 సంవత్సరాల నుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత భూ ఉత్తర్వులు బాధితులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి వివిధ చిక్కుముడులతో పెండింగ్ లో ఉండి పరిష్కారం కాని సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి తాసిల్దారులు, ఆర్డీఓల కార్యాలయాల్లో చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయామని బాధిత రైతులు విన్నవించడంతో ఇందుకు సంబంధించిన రికార్డులను క్షేత్రస్థాయి



నుండి తెప్పించుకుని భూ సమస్యలను పరిష్కరించామన్నారు. తాసిల్దారులు, ఆర్డీఓలు, సెక్షన్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధితుల సర్వే నంబర్లు రిజిస్ట్రేషన్ ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీ నోటిఫై చేయాలని రిజిస్ట్రార్ ను కలెక్టర్ ఆదేశించారు.

దీర్ఘకాలిక భూ సమస్యల బాధితులైన ఆళ్లగడ్డ మండలం చింతకొమ్మదిన్నె గ్రామ నివాసి సింగం కోటేశ్వర్ రెడ్డి సర్వే నెం.331-1 లో 5.42 ఎకరాలు, సిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామ నివాసితురాలు ఆకుల జయమ్మ సర్వే నెం.434-1 లో 0.64 ఎకరాలు, భవన మహానంది మండలం గాజులపల్లి గ్రామ వాస్తవ్యులు భవనాసి వెంకటాచలం సర్వే నెం.165-ఎ1లో 2.08 ఎకరాలు, భవనాసి నాగార్జున 165-ఎ2లో 1.62 ఎకరాలు, భవనాసి రవిచంద్రన్ సర్వే నెం.190లో 0.96 ఎకరాలు, 196లో 0.98 ఎకరాలు, ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామనివాసి వై. అర్జున్ రావు సర్వే నెం.734-2ఎ2 లో 0.18 ఎకరాలు, .734-2సి2 లో 0.32 ఎకరాలకు సంబంధించిన భూ ఉత్తర్వుల ప్రతులు సంబంధిత బాధిత రైతులకు పంపిణీ చేసి వాళ్ళ మోముల్లో సంతోషాన్ని చూసామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సంబంధిత రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని భావోద్వేగంతో వెలిబుచ్చారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో
# నంద్యాల జిల్లా రెండో స్థానం

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 02:
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 2,16,606 మందికి గాను 2,14,777 మందికి 90.93 కోట్ల పెన్షన్ల మొత్తాన్ని పంపిణీ చేసి 99.16 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నంద్యాల జిల్లా రెండో స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## లక్ష శివలింగాల పూజా కార్యక్రమంలో
# పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 02: నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న శ్రీ కృష్ణ దేవాలయం నందు ఓం శాంతి వారి ఆధ్వర్యంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా నిర్వహించిన లక్ష శివలింగాల పూజా కార్యక్రమం , లక్ష దీపోత్సవం కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాలలో ఇంత పెద్ద ఎత్తున లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం అలాగే లక్ష శివలింగాల పూజా కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కార్తీకమాసం అందరూ సంతోషంగా నిర్వహించుకున్నారని ఆ దేవదేవుడు అందరి కి మంచి చేయాలని దేవుని ఆశీస్సులు ప్రతి పనిలోనూ మీ వెంట ఉండాలని మీరు దిగ్విజయంగా మీ పనులను పూర్తి చేయాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సావిత్రి, హరిప్రియ, రాంగోపాల్ రెడ్డి మాధవస్వామి , కాంట్రాక్టర్ రవి, బ్యాంకు తిమ్మయ్య , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ అభివృద్ధికి సభ్యత్వాల నమోదు.!

**-ప్రతి నియోజకవర్గంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్.**

**-జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 02:
జిల్లాలో ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ సోసిఐటీలో సభ్యత్వం పొంది రెడ్ క్రాస్ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వ నమోదుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రెడ్ క్రాస్



సోసిఐటీలో సభ్యత్వం నమోదుకు తమ తమ శాఖల ద్వారా మూకుమ్మడిగా కృషి చేయాలన్నారు. 2025 జనవరి నాటికి ప్రతి నియోజకవర్గంలో 1000 కి పైగా సభ్యత్వాలు నమోదు అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. తద్వారా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, డిజాస్టర్/ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కేంద్రం, రెడ్ క్రాస్ కార్యాలయము ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాల్లో ప్రజలకు రెడ్ క్రాస్ సేవలు అందేలా కృషి చేద్దామని అధికారులను సూచించారు. రెడ్ క్రాస్ లో 25 వేల రూపాయలు చెల్లించి ప్యాట్రన్ సభ్యులుగా, 12,500 చెల్లించి వైస్ పాటర్న్ సభ్యులుగా, 1100 రూపాయలు చెల్లించి లైఫ్ మెంబర్స్ గా చేరవచ్చన్నారు. ప్యాట్రాన్, వైస్ ప్యాట్రాన్ గా చేరిన వారికి రెడ్ క్రాస్ జాతీయ అధ్యక్షులు/గౌరవ రాష్ట్రపతి ద్వారా అభినందన లెటర్ అందుతుందన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లాలోని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కొరకు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ విలువైన 95 బెడ్ షీట్లను కలెక్టర్ చేతుల మీదుగా సంబంధిత అధికారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ ఆర్గాన్ డోనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చెప్పిందే ఫైనల్..!

(మొదటి పేజీ తరువాయి)

దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ ఐవీఆర్ఎస్ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్దిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా..? దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి ఇకపై నిరంతరం అభిప్రాయాలు తీసుకోనున్నారు. పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనుందట చంద్రబాబు ప్రభుత్వం. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా %×ఌ=ా% ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. నేరుగా ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే..వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోందట.. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారట.. అదే సమయంలో ఇలా ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్ కాల్స్ కు ప్రజలు ఒపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్ కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి ప్రజలు తమ వంతుగా సహకరించాలని.. మంచి పాలనకు, నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఐవిఆర్ఎస్ విధానం ద్వారా వచ్చే ఖచ్చితమైన అభిప్రాయాల ద్వారా గతంలో మంచి ఫలితాలు సాధించిన సందర్భాలు ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల ఖరారు విషయంలో చంద్రబాబు ఇదే విధానాన్ని పాటించారు. అలాగే విజయవాడ వరదల సమయంలో ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే సాయంపైనా కాల్స్ ద్వారా సమాచారం తీసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో దీన్ని విరివిగా వాడేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారనీ సీఎంఓ తెలిపింది.

# అమరావతిలో కీలకమైన ఆస్పత్రి, కాలేజీ ఏర్పాటుకు ముందడుగు

### స్థలాన్ని పరిశీలించిన అధికారులు



అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2: :ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కీలకమైన ఆస్పత్రి, మెడికల్ కాలేజీకి ముందడుగు పడింది. ఏపీ మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల అమరావతిలో ఈఎస్ఐ ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఏర్పాటుకు 20 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఆమోదం తెలిపింది. ఈ మేరకు నెక్కల్లు సమీపంలో సర్వే నంబరు 20లో ఈ-8 రహదారి పక్కన ఉన్న స్థలాన్ని ఈఎస్ఐ, సీఆర్డీఏ అధికారులు పరిశీలించారు. నేషనల్ హైవేకు అనుసంధానం, రాబోయే రోజుల్లో అభివృద్ధి చేసే విధానం, దగ్గరలో స్థలాలు కేటాయించిన సంస్థల వివరాలను సీఆర్డీఏ అధికారులు ఈఎస్ఐ అధికారులకు వివరించారు. ఈఎస్ఐ ఆస్పత్రికి స్థలం కేటాయించిన ప్రాంతానికి సమీపంలోనే అమరావతి రైల్వే స్టేషన్ నిర్మాణం జరుగుతుందని సీఆర్డీఏ అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం రాజధాని సెంట్రల్ పాయింట్‌గా ఉంటుందన్నారు. అమరావతిలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి, వైద్య, నర్సింగ్, ఫార్మసీ కళాశాలలు నిర్మించాల్సి ఉన్నందున.. భవిష్యత్ అవసరాల కోసం మరో 20 ఎకరాలు కేటాయిస్తే బాగుంటుందనే అంశంపైనా చర్చించారు. ఈ స్థలాన్ని పరిశీలించిన వారిలో ఈ బీమా, వైద్య సేవల డైరెక్టర్ వీ ఆంజనేయ, ఈఎస్ఐసీ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, జాయింట్ డైరెక్టర్ జి.జగదీప్ గాంధీ, తహసీల్దారు రవిబాబు, సీఐఎస్ ప్లానింగ్ అధికారి రవితేజలు ఉన్నారు. ఈఎస్ఐకి నాన్ పొల్యూషన్ ఇండస్ట్రియల్ జోన్ పక్కన (బిజినెస్ పార్క్) 20 ఎకరాలను సీఆర్డీఏ కేటాయించింది. కృష్ణాయపాలెం నుంచి నెక్కల్లు వరకు రహదారి పక్కన ఈ ప్రాంతం ఉంది. త్వరలోనే ఆస్పత్రికి నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభించే అవకాశం ఉంది. కేంద్రం అమరావతిలో 500 పడకల ఈఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రితోపాటుగా 150 పడకల సూపర్ స్పెషాలిటీ పడకలతో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఓకే చెప్పింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన ఈఎస్ఐ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి.. విభజన తర్వాత తెలంగాణకు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఏపీలో ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడంతో కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.. ఈ మేరకు అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అమరావతిలో ఏర్పాటు చేయబోయే ఈ ఆస్పత్రి నిర్మాణం, నిర్వహణను ఈఎస్ఐ కార్పొరేషన్‌కే అప్పగిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వ్యయం చేయాల్సిన పని ఉండదు. ఒకవేళ రాష్ట్రమే నిర్వహించాలనుకుంటే ఒప్పందం వ్యయంలో 1/8 వంతు భరించాల్సి ఉంటుంది. రాబోయే రోజుల్లో అమరావతికి కనెక్టివిటీ పెరగనుంది. నేషనల్ హైవేలు, రైలు మార్గాలు కూడా అందుబాటులోకి రాబోతున్నాయి. భవిష్యత్తులో ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు కూడా వస్తాయి అంటున్నారు. ఆయా సంస్థల్లో ఉపాధి పొందే చిరుద్యోగులు ఈఎస్ఐ పరిధిలోకి వస్తారు.. ఇలా పలు అంశాలను పరిశీలించి రాష్ట్ర స్థాయి ఆసుపత్రిని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# కలెక్టర్ల సదస్సుకు నివేదికలు సిద్ధం చేయండి.!

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 02:
ఈనెల 10, 11 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారిచే కలెక్టర్ల సమావేశానికి సంక్షిప్త నివేదికలు సిద్ధం జేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించే కలెక్టర్ల సమావేశానికి సంబంధించి అన్ని పారామీటర్లలో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకుంటూ సంబంధిత సంక్షిప్త నివేదికలను అందజేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. స్పెషల్ అధికారులు, మండల తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసి పారిశుధ్య కార్యక్రమాలపై మున్సిపల్, పంచాయతీ అధికారులకు సూచనలు ఇవ్వాలన్నారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ భవనంలో టాయిలెట్ల నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈడబ్ల్యూఐడిసి ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 139 ఇంటర్మీడియట్ కాలేజీలలో 5,861 మంది విద్యార్థులలో 2,252 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారని తక్కువ శాతంతో పాస్ కావడానికి గల కారణాలేంటని డివిఇఓ ను కలెక్టర్ ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కాలేజీ ప్రిన్సిపాళ్ళందరితో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆపార్ ఐడి ఎన్రోల్మెంట్ శు క్రవారం లోగా 80 శాతం పూర్తి కావాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఈనెల 7 వ తారీకు మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి జిల్లా అధికారి, తాహసిల్దారు, ఎంపీడీవోలు ఏదో ఒక స్కూల్లో కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. రబీ పంటకు సంబంధించి ఈ క్రాప్ ఇన్సూరెన్స్ పూర్తి కావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు టాయిలెట్లు, త్రాగునీటి సదుపాయం, సోక్ పిట్ల నిర్మాణాలు, పశువుల షెడ్లు తదితర నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. నియోజకవర్గాల వారీగా గృహ నిర్మాణాల ప్రగతి నివేదికలు ఇవ్వాలన్నారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను పగడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

# విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

### జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమానికి 90 ఫిర్యాదులు.

### -ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి. -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 02:
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 90 ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అతారింటి వేదింపులు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్థలు మొదలగునవి ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్.యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# రాయితీపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 02:
ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద గృహ వినియోగదారులకు రాయితీపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేయనున్నామని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. సోమవారం పీజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం గోడపత్రికలను సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాయితీపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవాలని సూచించారు. గృహ వినియోగదారులు కూడ తమ ఇళ్ల పైకప్పుపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్తు బిల్లులను తగ్గించుకోవచ్చన్నారు. ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు 100 చదరపు అడుగుల స్థలం అవసరమన్నారు. నెలకు 130 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, ఇందుకోసం రూ. 60-70 వేల వరకు ఖర్చవుతుందన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.30 వేల రాయితీ లభిస్తుందన్నారు. రూ.వేయి బిల్లు వచ్చే వారికి సోలార్ ఏర్పాటు తర్వాత కేవలం రూ.338 బిల్లు మాత్రమే వస్తుందన్నారు. 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్పు రూ1.30 లక్షల నుంచి రూ.1.40 లక్షల ఖర్చుతో 300 చదరపు అడుగుల స్థలంలో ఏర్పాటు చేసుకుంటే 240 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, దీనికి రూ.60 వేలు రాయితీ లభిస్తుందన్నారు. 3 కిలోవాట్ల సామర్థ్యం యూనిట్పై రూ.78 వేల రాయితీ వస్తుందన్నారు. ఈ పథకం కింద బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ పథ కాన్ని జిల్లాలోని గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు www. pmsuryaghar.gov.in ఏపీ ఎస్పీడీసీఎల్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్తును వినియోగదారులు తమ ఇళ్లకు వినియోగించుకోగా, ఇంకా మిగిలితే దానిని విద్యుత్తు శాఖ కొనుగోలు చేసే వెసులుబాటు కూడా ఉందన్నారు. ఈ సమావేశంలో నెడ్క్యాప్ డెవలప్మెంట్ అధికారి వీరేంద్రబాబు, విద్యుత్తు శాఖ ఎస్ఈ జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో రూ. 70 వేల కోట్ల అప్పులు ,చేసిన అప్పులు ఎక్కడకు పోయాయి?

### పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోంది

### పవన్ కల్యాణ్ పై బొత్స సత్యనారాయణ విమర్శలు



అమరావతి ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 2: : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలపై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం స్మగ్లింగ్ అవుతోందని పవన్ అంటున్నారని... స్మగ్లింగ్ చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్నించారు. పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందని అన్నారు. మంత్రి ప్రమేయం లేకుండానే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. పవన్ చిత్తశుద్ధిని తాను శంకించడం లేదని చెప్పారు. 2004లో మంత్రి అయినప్పుడు తనకు ఎన్నో అధికారాలు ఉంటాయని భ్రమ పడ్డానని తెలిపారు. మంత్రి పదవి వచ్చినప్పుడు తొలుత 'హూ' అంటామని... ఆ తర్వాత 'ఆ' అంటామని చెప్పారు. కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయిందని... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని... యూనిట్ కు రూ. 1.20 పైంచారని బొత్స అన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని పెంచుతున్నారంటూ వైసీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని... కూటమి ప్రభుత్వం గత 6 నెలల్లో చేసిన రూ. 70 వేల కోట్ల అప్పులు ఎక్కడికి పోయాయని అడిగారు. మీ సోకులకు వాడుకుంటున్నారా? అని ప్రశ్నించారు. పెన్షన్లు తప్ప ఒక పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోయిందని బొత్స అన్నారు. గతంలో పథకాలు అందడం వల్ల మార్కెట్ మంచిగా ఉండేదని చెప్పారు. ఇప్పుడు వ్యాపారాలేమీ జరగడం లేదని అన్నారు. వాటాల కోసం ఎమ్మెల్యేలు తన్నుకుంటున్నారని... ఆ గొడవలకు చంద్రబాబు పంచాయితీ చేయడం ఏమిటని ఎద్దేవా చేశారు. బెల్ట్ షాపులకు కూడా వేలం వేస్తున్నారని... తమ సమీప గ్రామంలో బెల్టు షాపుకు రూ. 50 లక్షలకు వేలం వేశారని చెప్పారు. షర్మిల ఒక రాజకీయ పార్టీ నాయకురాలిగా మాట్లాడటం లేదని బొత్స అన్నారు. ఆమెను మీరు గుర్తిస్తున్నారేమో కానీ, తాము మాత్రం గుర్తించడం లేదని చెప్పారు. పీసీసీ చీఫ్ గా పలు అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడకూడదని అన్నారు. గతంలో తాను కూడా పీసీసీ అధ్యక్షుడిగా పని చేశానని గుర్తు చేసుకున్నారు.